GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID: sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 12-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## "సర్పంచ్ పదవులు మహిళలకు..

# అధికారాలు భర్తలకు..!

## గుండాల మండలంలో విచిత్ర పరిస్థితి".

## మహిళల పేరుతో గెలుపు.. భర్తల చేతిలో పెత్తనం..!

## పదవులు మహిళలకే.. అధికారాలు మాత్రం భర్తలకేనా..?

## సర్పంచ్ కుర్చీపై సతులు.. పాలనలో పతులు..!

**గుండాల జూలై 11(క్రైమ్ మిర్రర్ ):**

మహిళా సాధికారతకు బాటలు వేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి కీలక పదవులను అప్పగించింది. అయితే గుండాల మండలంలోని కొన్ని గ్రామాల్లో మాత్రం "పదవి భార్యది.. పెత్తనం భర్తది" అన్న చందంగా పరిస్థితులు నెలకొన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. సర్పంచ్ కుర్చీలో మహిళలు కూర్చున్నప్పటికీ, పంచాయతీ వ్యవహారాల్లో మాత్రం వారి భర్తలే చక్రం తిప్పుతున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

మిగతా 2లో

# ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూలై 11:** ప్రత్యేక ఓటరు విస్తృత సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించాలని మిర్యాలగూడ ఓటరు నమోదు అధికారి, ఆర్డీఓ ఎస్. రమణారెడ్డి అధికారులను ఆదేశించారు.పట్టణంలోని సుందర్‌నగర్ వార్డులోని 57, 58, 59 పోలింగ్ కేంద్రాల్లో శనివారం ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫారాలు పూర్తయిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బీఎల్ఓలకు సూచించారు. ఓటర్ల నమోదుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి స్థాయి ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు.బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) బీఎల్ఓలకు పూర్తి సహకారం అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్డీఓ సూచించారు. కార్యక్రమంలో బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ-సర్వే లక్ష్యం




- భూ భారతి విజయవంతమైన అమలుకు రీ-సర్వే కీలకం
- మార్చి--2027 నాటికి మూడు విడతల్లో రీ-సర్వే పూర్తి చేయాలి
- సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి**

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలంటే భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మార్చి--2027 నాటికి మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, అదనపు కలెక్టర్ అరుణారెడ్డి, ఏడి ల్యాండ్ సర్వే గిరిధర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

మిగతా 2లో

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ–సర్వే లక్ష్యం

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...., ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి వ్యవస్థను రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినప్పటికీ ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరుకోలేకపోయామని తెలిపారు.

ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సంబంధిత సమస్యలను కూడా పరిష్కరించినప్పటికీ, అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. తిరస్కరణలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో గుర్తించి నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ–సర్వే తప్పనిసరి అని నిపుణులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు. ఇందుకోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అయితే లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగాలు లేదా రెగ్యులరైజేషన్‌పై ప్రభుత్వం ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన భూ రీ–సర్వేతో సుమారు 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమైనట్లు వెల్లడించారు. ఇటీవల ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లను పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ–సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రీ–సర్వే కోసం అత్యాధునిక సాంకేతిక పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసే ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భూ రీ–సర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. రీ–సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల నిమిత్తం మరో రూ.10 కలిపి మొత్తం రూ.60 చెల్లిస్తామని తెలిపారు. చెల్లింపులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేయాలని అధికారులను ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా ప్రభుత్వం చేపడుతుందని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి సూచించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి నోటీసులు జారీ చేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ–సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సమీక్షిస్తూ మొదటి విడత పనులను వేగంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అప్పగించి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు ప్రారంభించని చోట్ల బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వేగంగా పూర్తి చేసి గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో అవకాశం రాని అర్హులను రెండో విడతలో చేర్చాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో రీ–సర్వేను నవంబర్‌లోపు పూర్తి చేయాలని, రెండో విడత గ్రామాల్లో మార్చి--2027 నాటికి పనులు పూర్తిచేయాలని సూచించారు. రీ–సర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 వేల గుడిసెలను గుర్తించి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలను స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారా కుట్టిస్తున్నట్లు తెలిపారు. జూలై 15లోపు బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందజేయాలని, ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## "సర్పంచ్ పదవులు మహిళలకు..

# అధికారాలు భర్తలకు..!

అధికారులతో సమావేశాలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణ, కాంట్రాక్టు పనుల చర్చలు, గ్రామ సమస్యల పరిష్కారాల్లో మహిళా ప్రజాప్రతినిధుల కంటే వారి భర్తలే ముందుంటున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మహిళలకు రాజకీయంగా నాయకత్వ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన రిజర్వేషన్లు కొన్ని చోట్ల కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేది మహిళలు, పదవులు చేపట్టేది మహిళలే అయినప్పటికీ, నిర్ణయాధికారం మాత్రం మరెవరి చేతుల్లో ఉంటే మహిళా సాధికారత లక్ష్యం ఎలా నెరవేరుతుందని సామాజిక వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. "సర్పంచ్ సంతకం ఆమెది... నిర్ణయం ఆయనదా?", "రిజర్వేషన్ మహిళలకు... రిమోట్ కంట్రోల్ భర్తల చేతుల్లోనా?" అనే ప్రశ్నలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి. మహిళలకు కేటాయించిన పదవులను వారి భర్తలు పరోక్షంగా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. మహిళా ప్రజాప్రతినిధులు స్వతంత్రంగా వ్యవహరించేలా ప్రోత్సహించడం, వారికి పరిపాలనా అంశాలపై అవగాహన కల్పించడం, స్థానిక సంస్థల్లో వారి పాత్రను బలోపేతం చేయడం అధికార యంత్రాంగం బాధ్యత అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మొన్న జరిగిన ఎమ్మెల్యే సమావేశంలో కూడా సర్పంచి భర్త పెత్తనం చాలా ఇస్తున్నారు. మహిళా రిజర్వేషన్ల అసలు లక్ష్యం నెరవేరాలంటే, పదవుల్లో మహిళల పేర్లు మాత్రమే కాకుండా, పాలనలో కూడా మహిళలే ముందుండే పరిస్థితులు ఏర్పడాలని ప్రజలు కోరుతున్నారు. మహిళా సాధికారతను బలోపేతం చేయాల్సిన వ్యవస్థలోనే మహిళల పాత్ర నామమాత్రంగా మారితే, రిజర్వేషన్ల స్ఫూర్తికే విఘాతం కలిగినట్టేనని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు.



## బుల్లెట్ ట్రైన్ భూసేకరణకు వ్యతిరేకంగా రైతుల పోరాటం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరిట తలపెట్టిన భూసేకరణను వ్యతిరేకిస్తూ బహదరుడా గ్రామంలో రైతులు చేపట్టిన నిరసనకు భారత్ రాష్ట్ర సమితి పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి, వారి భూములను కాపాడుకోవడానికి సాగుతున్న ఈ పోరాటంలో తాము అండగా ఉంటామని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొలను ప్రదీప్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం గ్రామాన్ని సందర్శించి రైతులకు ప్రత్యక్షంగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కొలను ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ బుల్లెట్ ట్రైన్ అనే పేరు చెప్పి రైతుల పొలాలను, భూములను బలవంతంగా ఆక్రమించాలని ప్రభుత్వం చూస్తోందని, ఈ ఆలోచనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుంది. మీ భూములను లాక్కోవాలని చూస్తే సహించేది లేదు, క్షేత్రస్థాయిలో రైతు పక్షాన నిలబడి పోరాటం చేస్తాం అని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు మద్దతుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల అప్ప, ముఖ్య నాయకులు జనార్ధన్, బీసీ సెల్ అధ్యక్షులు అర్జున్, లీగల్ సెల్ ప్రతినిధి జై కృష్ణ, వేణు, బిక్షపతి, పరమేష్, బాలరాజ్ లతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని రైతు పోరాటానికి మద్దతు పలికారు.

## అత్తాపూర్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన పి. సీతయ్య

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా పి. సీతయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా అత్తాపూర్ సీఐగా ఆయన నియమితులయ్యారు. పోలీస్ స్టేషన్‌కు విచ్చేసిన నూతన సీఐ సీతయ్యకు స్టేషన్ సిబ్బంది, తోటి పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన స్టేషన్ పరిధిలోని సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సీఐ సీతయ్య మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో గస్తీ (పెట్రోలింగ్)ని మరింత ముమ్మరం చేస్తామన్నారు. కాలనీల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి నిఘా ఉంచుతామని హెచ్చరించారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సృహద్భావ వాతావరణం ఉండేలా చూస్తామని, బాధితులు ధైర్యంగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మహిళల భద్రతకు, ట్రాఫిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, నేరరహిత ప్రాంతంగా మార్చడానికి స్థానిక ప్రజలు, కాలనీవాసులు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# జనసేన ను తెలంగాణ లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మారుస్తా: డాక్టర్ గడల శ్రీనివాసరావు




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రారంభించినట్లు మాజీ హెల్త్ డైరెక్టర్, జనసేన రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ఉద్యమాలకు, ప్రజా పోరాటాలకు, సామాజిక చైతన్యానికి చిరునామా అని పేర్కొన్న ఆయన, గోదావరి జలాలు, సింగరేణి బొగ్గు గనులు, అటవీ సంపద, ఖనిజ వనరులు, సారవంతమైన వ్యవసాయ భూములు వంటి అపార సహజ సంపద ఉన్నప్పటికీ జిల్లా అభివృద్ధిలో వెనుకబడటం పాలకుల రాజకీయ వైఫల్యానికి నిదర్శనమన్నారు.సహజ వనరులు ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన చోట, నిరుద్యోగం, సాగునీటి సమస్యలు, పారిశ్రామిక అభివృద్ధి లోపం, రైతుల ఇబ్బందులు, గిరిజన ప్రాంతాల నిర్లక్ష్యం ఇప్పటికీ కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, యువతకు ఉపాధి, రైతులకు భరోసా, మహిళలకు ఆర్థిక భద్రత వంటి హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటిని వెంటనే అమలు చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.జిల్లాలో గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించే ప్రాజెక్టులు, సింగరేణి కార్మికుల సంక్షేమం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు గిట్టుబాటు ధర, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, మెరుగైన వైద్య, విద్యా సదుపాయాలు వంటి అంశాలపై జనసేన నిరంతరం ప్రజల తరఫున పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.జనసేన పార్టీ కేవలం ఎన్నికల కోసం పనిచేసే పార్టీ కాదని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమాలు, ఆందోళనలు, ప్రజా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ప్రతి మండలం, ప్రతి గ్రామంలో పార్టీ కమిటీలను బలోపేతం చేసి యువత, మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థులను జనసేనతో అనుసంధానం చేస్తామని వెల్లడించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సహకార సంఘాల ఎన్నికలు, తదుపరి అన్ని ప్రజాప్రతినిధుల ఎన్నికల్లో జనసేన పార్టీ సమర్థవంతంగా పోటీ చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలను ప్రజలు చూశారని, ఇప్పుడు నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన రాజకీయాలకు అవకాశం ఇవ్వాల్సిన సమయం వచ్చిందన్నారు.రేపు కొత్తగూడెంలో నిర్వహించే ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర నాయకులు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు.ఈ సమావేశం ద్వారా జిల్లాలో జనసేనను మరింత బలోపేతం చేసే కార్యాచరణకు శ్రీకారంచు డతామని పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జి మిరియాలు రామకృష్ణతో పాటు తుడుం ఉత్తమ్ రాజ్, భానోత్ దేవేందర్, సచ్చు శ్రవంత్ కన్నా, జగన్ మోహన్, తుమలపూడి గంగాధర్, శివరాత్రి రమణ కుమార్, కొమ్ము ఆచూత్, మైలవరపు మణికంఠ, శీలం వంశీ, డేవిడ్ రాజు, కట్ట రామకృష్ణ, పిట్టల కళ్యాణ్, కొప్పుల నిర్మల, విజయలక్ష్మి, పూలరావు, అనుముల నరేష్, బాలరాజు, నాయకులు,పాల్గొన్నారు.



## ఓటు హక్కును ఎవరు కోల్పోకుండా ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలి

**కూకట్ పల్లి, జూలై 11 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ రోడ్ నెం.4, మోతీనగర్ డివిజన్ అవంతినగర్ ప్రాంతాల్లో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ నాయకుడు, బీఎల్ఏ సభ్యుడు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి సర్ ప్రక్రియ విజయవంతం అయ్యేలా సమిష్టిగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ బాబు, రాఘవేందర్, శ్రీనివాస్, మన్నె గోపాల్ చౌదరి, రాజేష్, అరవింద్, దినేష్, గంధం రాజు, బాబ్జి, తూము మనోజ్, మక్దూం, శివ చౌదరి, బచ్చు మల్లీ, సంధ్య, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్‌లో సర్ పై అవగాహన సదస్సు

బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలి

బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కూకట్‌పల్లి మెంబర్‌షిప్ డ్రైవ్ ఇన్‌చార్జి గజ్జెల నగేష్

**బాలానగర్, జూలై 11 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కూకట్‌పల్లి మెంబర్‌షిప్ డ్రైవ్ ఇన్‌చార్జి గజ్జెల నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశమై సర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. బూత్ స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను వివరించడంతో పాటు, ఏజెంట్లకు ఉన్న పలు సందేహాలను నివృత్తి చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో బాలానగర్ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ 44 బూత్‌ల బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితా సవరణలో భాగస్వామి కావాలి

కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావేటి నాగార్జున

**కూకట్ పల్లి, జూలై 11 (క్రైమ్ మిర్రర్) :** అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితా సవరణలో భాగస్వామి కావాలని కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావేటి నాగార్జున అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి గ్రామంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ అధ్యక్షులు బండి రమేష్ ఆదేశాల మేరకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కావేటి నాగార్జున ఆధ్వర్యంలో<బూత్ నెంబర్ 1,2,4,7 బూత్ నెంబర్లలో బిఎల్ఓ లతో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియపై ఇంటింటా అవగాహన కల్పించారు. అనంతరం కావేటి నాగార్జున మాట్లాడుతూ అవసరమైన దరఖాస్తు పత్రాలను సక్రమంగా నింపి ఈ నెల 15వ తేదీలోపు సమర్పించాలని ప్రజలను కోరారు. అలాగే ఓటరు వివరాలు సరైన విధంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి అత్యంత అవసరమని తెలియజేశారు. ఓటు హక్కు ప్రతి పౌరునికి లభించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడానికి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రజలందరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడంలో ప్రజల సహకారం ఎంతో కీలకమని, ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించడం సామాజిక బాధ్యతగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని పేర్కొన్నారు.



# కాంగ్రెస్ సర్కార్ రైతు ఆశీర్వాద సభ ఒక పచ్చి అబద్ధాల సభ

-ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మండిపాటు

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో: ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రైతు ఆశీర్వాద సభ కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించే ఒక పచ్చి అబద్ధాల సభ అని రైతులను ఆశీర్వదించడానికి కాదు వారిని వంచించడానికి పెట్టిన సభ అని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ మంత్రులు వేదికపై చెప్పినవన్నీ ఒట్టి బూటకపు మాటలేనని ఆయన కొట్టిపారేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఓ ప్రకటనలో ఈ విధంగా మాట్లాడారు.రైతు భరోసా రుణ మాఫీ అంతా దగా మాట తప్పిన కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతాంగాన్ని నట్టేట ముంచింది. ఎకరాకు రూ. 15,000 ఇస్తామని ఎన్నికల ముందు ప్రగల్భాలు పలికి ఇప్పుడు దాన్ని ఎగ్గొట్టేందుకు కుట్రలు చేస్తోంది. గత తొమ్మిది రోజుల్లో రూ. 7,491 కోట్లు ఇచ్చామంటూ రేవంత్ రెడ్డి చెబుతున్న లెక్కలన్నీ కాగితాలకే పరిమితం. క్షేత్రస్థాయిలో ఏ ఒక్క రైతు పూర్తిస్థాయిలో లబ్ధి పొందలేదు. బ్యాంకుల్లో వేల కోట్ల రుణ మాఫీ చేశామని చెబుతున్నా రేషన్ కార్డులు ఆధార్ కార్డుల సాకుతో సగానికి పైగా రైతులను రుణ మాఫీకి దూరం చేశారు. కేసీఆర్ హయాంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లో పడ్డ రైతు బంధు నిధులను నిలిపివేసి రైతులను భిక్షగాళ్లలా మార్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదే.



**అస్తవ్యస్తమైన విద్యుత్ రెవెన్యూ వ్యవస్థలు**

కేసీఆర్ పదేళ్ల సువర్ణ పాలనలో తెలంగాణ రైతాంగం 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను కళ్లారా చూసింది. రాత్రిపూట బావుల వద్దకు వెళ్లే తిప్పలు తప్పాయి. కానీ ఈ కాంగ్రెస్ 11 నెలల తుగ్లక్ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని అంధకారం నెలకొంది. లో-వోల్టేజ్ సమస్యలతో మోటర్లు కాలిపోతున్నాయి. ఇక ధరణి పోర్టల్‌ను రద్దు చేసి భూమాత పేరుతో కాంగ్రెస్ తెస్తున్న మార్పులు కేవలం భూ కబ్జాలకు పైరవీకారులకు దారులు వేయడానికే. ఈ-పాస్‌బుక్కుల పేరుతో సామాన్య రైతులను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నారు.

**కాళేశ్వరం మేడిగడ్డపై కుట్రపూరిత రాజకీయం**

తెలంగాణను సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలు వారి అజ్ఞానానికి నిదర్శనం. స్వల్ప సాంకేతిక లోపంతో మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగితే దాన్ని బాగు చేసి రైతులకు నీరివ్వడం చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వం పగటి రాజకీయాలు చేస్తోంది. వరద నీటిని సముద్రం పాలు చేస్తూ ప్రాజెక్టును ఎండబెట్టి రైతులను కరువులోకి నెడుతున్నారు. కేసీఆర్ కాళేశ్వరం కట్టబట్టే పదేళ్లపాటు తెలంగాణలో కోటి ఎకరాల మాగాణం సాధ్యమైంది. రైతులు పండించిన ప్రతి గింజా కేసీఆర్ విజన్ వల్లే సాధ్యమైంది తప్ప, ఈ కాంగ్రెస్ చేతకానితనం వల్ల కాదు అహంకారం కాంగ్రెస్ నేతలదే -- ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం కసీఆర్ ఫామ్‌హౌస్ గురించి మాట్లాడే రేవంత్ రెడ్డి తాము సెక్రటేరియట్‌ను వదిలి కేవలం ఢిల్లీ చుట్టూ మోకరిల్లుతున్న విషయాన్ని మరువరాదు. అప్పుల కుప్ప అంటూ తెలంగాణపై విషం చిమ్ముతూ మరోవైపు ఆరు గ్యారంటీలను అటకెక్కించారు. ఖమ్మం గడ్డ ఎప్పుడూ మోసాన్ని సహించదు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి వారి మోసపూరిత వాగ్దానాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం మరియు ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పడం ఖాయం. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలబడి పోరాడుతుంది అని అన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి శస్త్ర చికిత్స

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి శనివారం ఉదయం ముంబయిలో శస్త్ర చికిత్స జరిగింది. ఆయన రెండు భుజాలకు రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్ తీవ్రంగా ఉన్నాయి. ఇటీవల వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు- వీలైనంత త్వరగా శస్త్ర చికిత్స అవసరమని వైద్య నిపుణులు స్పష్టం చేశారు. అప్పటికే పవన్ కళ్యాణ్ నిర్వహించాల్సిన అధికారిక కార్యక్రమాలు నిర్ణయం అయినందున వాటిని ముగించుకొన్న తరువాత శస్త్ర చికిత్స చేయించుకొంటాను అని పవన్ కళ్యాణ్ వైద్యులకు తెలియచేశారు. రెండు భుజాలకు ఒకేసారి శస్త్ర చికిత్స చేయడం వల్ల నొప్పి తీవ్రత భరించలేని స్థాయిలో ఉంటుందని వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో కుడి భుజానికి సంబంధించిన రొటేటర్ కఫ్ ఇంజ్యూరీకి శనివారం ఆపరేషన్ చేశారు. ముందస్తుగా చేయాల్సిన వైద్య పరీక్షలను శుక్రవారం నిర్వహించారు. శనివారం రోజున నిర్వహించిన ఆపరేషన్ కు మూడున్నర గంటల సమయం పట్టినట్లు వైద్యులు తెలిపారు. మరో భుజానికి రెండు నెలల వ్యవధిలో శస్త్ర చికిత్స చేయాల్సి ఉంటుంది.

**పదేళ్ళ నుంచి నొప్పి భరిస్తూ...**

పవన్ కళ్యాణ్ కి 2016లో భుజానికి గాయాలు అయ్యాయి. ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు తగిన విశ్రాంతి అవసరం అని సూచించినా సమావేశాలలో పాల్గొన్నారు. 2018లో చేపట్టిన పోరాట యాత్ర సందర్భంలో జనసేన పార్టీ శ్రేణులు తమ అభిమాన నాయకుడికి దగ్గరగా వెళ్లి చేతులు కలపాలి అనే ఉద్దేశంతో చేతులు పట్టి లాగేవారు. ఆ సందర్భంలో నొప్పి కలిగినా భరించేవారు. ఈ యాత్రల్లో అభిమానులు దూసుకువచ్చి మరీ పవన్ కళ్యాణ్ తో కరచాలనం చేయాలని ఉత్సాహంతో చేతులు గుంజేవారు. అప్పుడు నొప్పి విపరీతంగా వచ్చినా పంటి బిగువున భరించారు. ఆ తరవాత కూడా ఆ గాయాలను అశ్రద్ధ చేశారు. 2019 ఎన్నికల అనంతరం రాయలసీమ జిల్లాల్లో.. ముఖ్యంగా మదనపల్లెలో టమోటా రైతుల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్ళిన సందర్భంలో పార్టీ శ్రేణులు, అభిమానులు పవన్ కళ్యాణ్ కి చేరువగా వెళ్ళి కరచాలనం చేయడం, ఆప్యాయంగా హత్తుకొనే సందర్భాల్లో గాయాలు తిరగబెట్టాయి. అయినా పట్టించుకోలేదు. గత సార్వత్రిక ఎన్నికలు, అంతకు ముందు వారాహి యాత్ర సందర్భంలోను అభిమానులు కరచాలనం కోసం దూసుకు వచ్చేవారు. గాయాల వల్ల నొప్పి వస్తున్నా భరించారు. ఏప్రిల్ మాసంలో పవన్ కళ్యాణ్ ముక్కుకి శస్త్ర చికిత్స చేసే సందర్భంలో పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంలో భుజాలకు రొటేటర్ కఫ్ ఇంజ్యూరీస్, మజిల్ టేర్స్ తీవ్ర స్థాయిలో ఉన్నట్లు గుర్తించారు. ఇంత తీవ్ర గాయాలు ఉన్నప్పటికీ ఏ విధంగా భరిస్తున్నారు అని వైద్యులు ఆశ్చర్యపడ్డారు. వీటికి వీలైనంత త్వరగా ఆపరేషన్ చేయాలని అప్పుడే వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే కొద్ది వారాల కిందట ముంబయిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో భాగంగా శనివారం కుడి భుజానికి ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతోంది.

# టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో... 27న తెలంగాణ జర్నలిస్టుల ఛలో పార్లమెంట్

హైదరాబాద్(క్రైమ్ మిర్రర్): కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, ఈ నెల 27వ తేదీన "తెలంగాణ జర్నలిస్టుల ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల డిమాండ్ల సాధనకై ఈ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు వారు శనివారం నాడిక్కడ మీడియాకు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ, జర్నలిస్టుల రక్షణ చట్టం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు తదితర డిమాండ్ల పై 27న ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద (జంతర్ మంతర్ లో) ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఛలో పార్లమెంట్ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు పదిహేనేళ్ళ పాటు కొనసాగిన స్కీం ను కేంద్ర ప్రభుత్వం గత కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్దరించలేదని, దీంతో జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసుల సదుపాయాన్ని పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన సందర్భంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో "నేషనల్ మీడియా కమీషన్"ను ఏర్పాటు చేయాలని కోరారు.

# లార్డ్స్ శ్రీ విద్యావాణి హైస్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): ఆర్.ఎన్. రెడ్డి నగర్ కాలనీలోని లార్డ్స్ శ్రీ విద్యావాణి హైస్కూల్లో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో ఓత్ (ఇన్వెస్టిచర్) సెరిమనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల లార్డ్స్ బీరప్ప నూతనంగా ఎన్నికైన స్కూల్ క్యాబినెట్ సభ్యులకు బ్యాడ్జీలు, సాష్‌లు అలంకరించి పదవీ బాధ్యతలు అప్పగించారు. అనంతరం విద్యార్థులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సిద్దాల లార్డ్స్ బీరప్ప మాట్లాడుతూ, నాయకత్వం అనేది గౌరవంతో పాటు గొప్ప బాధ్యత అని, విద్యార్థి నాయకులు నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో తమ బాధ్యతలను నిర్వహిస్తూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నాయకత్వం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నిర్ణయ సామర్థ్యం, జట్టు భావన పెంపొందుతాయని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ కిషన్ రావు మాట్లాడుతూ, విద్యార్థి నాయకత్వం వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాది అని, ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.





# కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

**కూకట్ పల్లి, జులై 11 (క్రైమ్ మిర్రర్) :** ఏ ఒక్క కార్మికునికి అన్యాయం జరిగిన సహించేది లేదని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ చౌరస్తా లోని "సీతమ్మ చాపల పులుసు హోటల్లో" పప్పు అనే కార్మికుడు హోటల్లో పని చేసేవారు. హోటల్ యజమాన్యం పప్పుకి గత నెల వేతనం రావాల్సి ఉండగా సీతమ్మ చాపల పులుసు హోటల్ యజమాన్యం అతన్ని పట్ల నిర్లక్ష్యం చేస్తూ అతనికి వేతనం ఇవ్వకుండా మాయమాటలు చెప్పి అతని ఇబ్బంది పెట్టేవారు. అడిగి అడిగి విసుగు చెందిన పప్పు అనే కార్మికుడు కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన మూసాపేట్ చౌరస్తా లో ఉన్న హోటల్ యజమాన్యం దగ్గరికి వెళ్లి కార్మికుడు పప్పు కి రావాల్సిన వేతనం ఇప్పించడం జరిగింది. కార్మికుడు పప్పు మాట్లాడుతూ నాకు మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మికనాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్ సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ ఉమ్మడి డివిజన్ బీజేపీ అధ్యక్షుడిగా చిన్నగాలోల రాజు నియామకం

**కూకట్ పల్లి, జులై 11 (క్రైమ్ మిర్రర్) :** భారతీయ జనతా పార్టీ శేర్లింగంపల్లి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షుడి గా చిన్నగాలోల రాజును అధిష్టానం నియమించింది. శు క్రవారం బీజేపీ పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా




అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి రాజు కి నియామక పత్రం అందజేసి అయన మాట్లాడుతూ రాజు లాంటి యువనాయకులు డివిజన్ లోని పార్టీ నాయకులతో కలిసి మెలిసి పని చేస్తూ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్ లో బీజేపీ జెండా ఎగరవేయాలని తెలిపారు. పార్టీ లో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం దక్కుతుందని వివరించారు. అధ్యక్షుడు గా నియమక పత్రం అందుకున్న అనంతరం రాజు మాటాడుతూ తన పై నమ్మకం ఉంచి పార్టీ ఇచ్చిన బాధ్యతను అప్పగించినందుకు అధిష్టానానికి ధన్యవాదములు తెలిపి, తప్పకుండ నెరవేర్చి డివిజన్ లో బీజేపీ జెండా ఎగరడవేసేలా కృషి చేస్తానని తెలిపారు

# నాయినిపల్లి మైసమ్మ దేవస్థానానికి వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలంలోని నాయినిపల్లి మైసమ్మ దేవస్థానానికి రాష్ట్రంలోని నలుమూలల నుండి ప్రతి ఆదివారం వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని దశలవారీగా పరిష్కరించాలని, భక్తులకు సౌకర్యాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ నాయినిపల్లి మైసమ్మ దేవస్థానాన్ని సందర్శించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్, ఆలయ ఈవో, రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, ఎక్సైజ్, గ్రామపంచాయతీ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య, ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు గ్రామస్తుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....., ప్రతి ఆదివారం వివిధ జిల్లాల నుండి వేలాది మంది భక్తులు నాయినిపల్లి మైసమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్నందున వారి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యాన్ని ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని, తగిన సంఖ్యలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి సౌకర్యం, విశ్రాంతి కోసం షెడ్లు, అవసరమైన చోట్ల విద్యుత్ వెలుగులు కల్పించాలని ఆదేశించారు. ఆలయానికి వచ్చే ప్రధాన రహదారిపై తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో రహదారి విస్తరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. భక్తులు తమ వాహనాలకు పూజలు నిర్వహించే ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా యూ-టర్న్ సౌకర్యం, వాహనాల రాకపోకలకు అనువైన మార్గాలు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆలయ అభివృద్ధి, ఆలయ భూముల పరిరక్షణ, పరిసర ప్రాంతాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన శాశ్వత



సౌకర్యాల కల్పన వంటి అంశాలపై వచ్చే సోమవారం చిన్న కార్పాముల గ్రామంలో గ్రామసభ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామసభలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, అధికారులు పాల్గొని ఆలయానికి సంబంధించిన సమస్యలపై సమగ్రంగా చర్చించి తీర్మానాలు చేయాలని, ఆ తీర్మానాల ఆధారంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని సూచించారు. దేవదాయ శాఖ నుంచి ఆలయ అభివృద్ధికి కావలసిన అనుమతులను తీసుకోవాలని ఈవోను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఆదివారం భక్తులు నిర్వహించే అన్నదానాలు, విందు కార్యక్రమాలు క్రమబద్ధంగా జరిగేలా ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలని, ఇక్కడి ఆచారం ప్రకారం ఆలయ ప్రాంగణంలో భక్తులు మద్యం విందు కార్యక్రమాలు నిర్వహించే వాటికి ఆలయ ఈవో ద్వారానే ఆలయ ప్రాంగణం రెండు నిర్వహించే మొత్తం విందు కార్యక్రమాలకు ప్రతి ఆదివారం ఒకే ఫీజు చెల్లించి, ఎక్సైజ్ శాఖ నుంచి అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈవోను ఆదేశించారు. దీనివల్ల కార్యక్రమాల నిర్వహణలో పారదర్శకత పెరగడంతో పాటు ఆలయ పరిపాలన కూడా సక్రమంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి వివిధ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, భక్తులకు ఇబ్బందులు కలిగించే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. దేవదాయశాఖ నుండి అవసరమైన మేరకు సౌకర్యాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భక్తులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పెద్ద కారుపాముల గ్రామంలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఈనెల 24వ తేదీ లోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# వార్తలు చదువుతున్నది..తెలుగు యూనివర్సిటీ విద్యార్థులు

**క్రకూకట్ పల్లి, జులై 11 (క్రైమ్ మిర్రర్):** ప్రైవేటు వ్యక్తుల బారి నుంచి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి క్యాంపస్ ను కాపాడుకునేందుకు విద్యార్థుల ప్రారంభించిన నిరసన పది రోజులు దాటిన ఉధృతి తగ్గలేదు. శనివారం రోజు సెలవు రోజు అయినప్పటికీ జర్నలిజం విభాగం విద్యార్థులు, భాషా శాస్త్ర, జ్యోతిష్యం విభాగం, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది అధిక సంఖ్యలో దీక్షలో కూర్చున్నారు. సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ నినాదాలు హోరెత్తించారు. తెలుగు యూనివర్సిటీ జోలికి వస్తే ఖబర్దార్ హెచ్చరించారు. విద్యార్థులు గల మెత్తితే.. కబ్జాదారులే పారిపోరా అంటూ జర్నలిజం విద్యార్థులు పాటలు పాడుతూ, వార్తలు చదువుతూ, కవితల రూపంలోనూ తమ నిరసన తెలిపారు. స్టూడియో రూపంలో ఓ సెట్ ను అక్కడే వేసి ఆకట్టుకున్నారు. శనివారం రోజు ముఖ్యంశాలు అంటూ తెలుగు యూనివర్సిటీలో జరుగుతున్న ఉద్యమాలను తెలియజేశారు. సేవ్ నాంపల్లి క్యాంపస్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకురాలు, తెలుగు వర్సిటీతో రెండు దశాబ్దాలకు పైగా అనుబంధం ఉన్న డాక్టర్



షేక్ హసీనా మాట్లాడుతూ.. తమ యూనివర్సిటీ కాపాడుకోవడానికి విద్యార్థులు చేస్తున్న ఈ ఉద్యమానికి అందరూ మద్దతు పలకాలి అన్నారు. తెలుగు యూనివర్సిటీ సకల కళలకు, వినూత్న కోర్సులకు నిలయమని చెప్పారు. ఇటువంటి యూనివర్సిటీకి బాచుపల్లి, నాంపల్లి క్యాంపస్ లే కాదు.. ఇంకో క్యాంపస్ ఏర్పాటు చేసినా తక్కువే అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఆవేదనను ఆందోళనను అర్థం చేసుకొని సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. సరస్వతీ దేవాలయాన్ని, ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం సరికాదన్నారు. ఇదే యూనివర్సిటీలో విద్యార్థులకు పాఠాలు నేర్పిన జయధీర్ తిరుమలరావు కూడా విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలని కోరారు. ఆద్య కళ అంటే తమకు గౌరవమేనని, దానికి మేం వ్యతిరేకం కాదు కానీ, దయచేసి యూనివర్సిటీ జోలికి రావద్దని విన్నవించారు. తెలుగు యూనివర్సిటీ పరిరక్షణ సమితిలో జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిజం, భాష శాస్త్ర, జ్యోతిష్య విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పీహెచ్డీ స్కాలర్లు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారు

**మందమర్రి టౌన్ జులై 11 క్రైమ్ మిర్రర్:** బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి ఉనికిని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పై లేనిపోని విమర్శలు చేస్తున్నారని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి సర్ ప్రక్రియను గురించి నిన్న ప్రెస్ మిత్రుల ఆధ్వర్యంలో చేసి న ఆరోపణలు ఏ ఒక్కటి సరియైనవి కావని శనివారం మందమర్రి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ప్రతి ఒక్క అర్హులైన నిరుపేద కుటుంబాలకే చెందాలనే ఆకాంక్షతో మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారులను పలుమార్లు హెచ్చరించడం జరిగిందన్నారు. దానిలో భాగంగా 560 డబుల్ బెడ్రూంలలో గత సంవత్సరం 250 డబుల్ బెడ్ రూమ్ లను దరఖాస్తు చేసుకున్న వ్యక్తులలో అర్హులైన వ్యక్తులకే లక్కీ డ్రా ద్వారా అందజేశామన్నారు.. రెండో విడత డబుల్ బెడ్ రూంలో 400 పై చిలు కు అప్లికేషన్లు ఇవ్వగా వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అర్హులైన వ్యక్తులకు అందజేయడం జరిగిందని దానిలో అర్హులైన బిఆర్ఎస్ వ్యక్తులు కూడా ఉన్నారని ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగానే డబుల్ బెడ్ రూమ్లో కేటాయించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆరోపణలను వెనుకకు తీసుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ నాయకులు చూస్తూ ఊరుకోరని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు దళిత బంధు బీసీ బందు మైనార్టీ బందు తీసుకొని వచ్చారు కానీ ఏ ఒక్కరికైనా అర్హులైన పేదవారికి అందజేయలేదు, బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేకు దగ్గరగా ఉన్న వ్యక్తులకు మాత్రమే ఈ దళిత బంద్ గాని బీసీ బందు గాని మైనార్టీ బంద్ గాని ఇవ్వడం జరిగింది కానీ ఏ ఒక్క అర్హులైన పేదవారికి ఇచ్చిన దాతలు మీ హయాములో జరగలేదని సూచించారు. ఈరోజు మీ ఉనికిని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తున్నారు. ప్రతిరోజు మంత్రిగారు ప్రతి ఒక్క ఏరియాలో మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజల వద్దకు వెళ్లి వారి యొక్క సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు వాటిని తీరుస్తున్నారని చెప్పారు. ఏరోజైనా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమ న్ ప్రజల సమస్యలను పట్టించుకున్న దాఖలు ఉన్నాయని ప్రశ్నించారు. ఎన్నికైన రెండున్నర సంవత్సరాలలోనే 600 కోట్లతో మందమర్రి లోని రోడ్లు డ్రైనేజీలు పూర్తి చేయించి అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్తున్నారని ఇకముందు కూడా ఎన్నో అభివృద్ధి పనులు చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోల్సార్ లక్ష్మణ్, నోముల ఉపేందర్ గౌడ్, ఎండి పాషా, మం కు రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**కూకట్ పల్లి, జూలై 11 (క్రైమ్ మిర్రర్) :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా నియమితులైన శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూర్ మర్యాదపూర్వకంగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరకపూడి గాంధీని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ని, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి ని వేర్వేరుగా కలిసి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి డీసీసీ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి శిరీష సత్తూర్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పూర్తి అంకితభావంతో పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు శిరీష సత్తూర్‌కు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల శివకుమార్, ప్రగతి నగర్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, పోసాల రాజు, కనక రెడ్డి, ముత్యం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ మిర్రర్ ఎక్స్‌క్లూజివ్: మూతపడిన పాఠశాలలో విద్యార్థుల సందడి.. తిరుమలాపురంలో అద్భుతం!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలలు అంటేనే వెనకబడి ఉంటాయనే అపోహలను గొల్లపల్లి మండలం తిరుమలాపురం (పి డి)గ్రామస్తులు పటాపంచలు చేశారు. రెండేళ్లుగా తాళాలు పడి, నిశ్శబ్దంగా మారిన ప్రభుత్వ పాఠశాలను, ఒక ఉపాధ్యాయుడి పట్టుదల.. గ్రామస్తుల ఐక్యతతో మళ్ళీ విద్యా దీపాలతో కళకళలాడేలా చేశారు.

**వెలుగులోకి తెచ్చిన 'బడిబాట'**

2024 జూలైలో తిరుమలాపురం పాఠశాలకు ఎస్.జి.టి (గా+ు) ఉపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన గోస్కుల శ్రీనివాస్ , మూతపడి ఉన్న బడిని చూసి చలించిపోయారు. ఎలాగైనా పాఠశాలను తెరిపించాలని సంకల్పించి, వినూత్న రీతిలో 'బడిబాట' కార్యక్రమాన్ని చేపట్టారు. సాంకేతికతతో చైతన్యం: ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో విద్యార్థుల తల్లిదండ్రులను కలుస్తూ, పాఠశాల ప్రాముఖ్యతను, అందుతున్న సౌకర్యాలను సోషల్ మీడియా వీడియోల ద్వారా వివరించారు.

గ్రామస్తుల సహకారం: సర్పంచ్ కాశ అంజలి గంగాధర్, ఉప సర్పంచ్ మస్కం ఆంజనేయులు, మరియు గ్రామ నాయకుల సహకారంతో గ్రామసభ నిర్వహించి, తల్లిదండ్రులలో నమ్మకాన్ని కలిగించారు. రికార్డు స్థాయి అడ్మిషన్లు: ఈ కృషి ఫలితంగా, ఒక్కరోజే 30 మంది విద్యార్థులు పాఠశాలలో చేరగా, ప్రస్తుతం 1 నుండి 6వ తరగతి వరకు 70 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య**

"ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా, మా గ్రామంలోనే మా పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు సంతోషంగా ఉంది" అని స్థానిక తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలోనే మూతపడిన పాఠశాలలను తిరిగి ప్రారంభించిన వాటిలో అత్యధిక అడ్మిషన్లు సాధించిన పాఠశాలగా తిరుమలాపురం గుర్తింపు పొందింది.

**ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు:**

ఈ పునఃప్రారంభానికి సహకరించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు, గ్రామ ప్రజలకు మరియు తనపై నమ్మకంతో పిల్లలను పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు అక్షర జ్ఞానంతో పాటు, నిత్యజీవిత నైపుణ్యాలను అందించడమే తన లక్ష్యమని ఆయన








# సింగరేణి సీఎంఓఏఐ అధికారులకు సంఘీభావం తెలిపిన బీసీ సంఘం నాయకులు

**మందమర్రి టౌన్ జూలై 11 క్రైమ్ మిర్రర్:** సింగరేణి అధికారుల సంగం సీఎంఓఏఐ ఆధ్వర్యంలో చేస్తున్న 13వ రోజు రిలే నిరాహార దీక్షకు బీసీ అసోసియేషన్ మందమర్రి ఏరియా సభ్యులు శనివారం అధికారులకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ మందమర్రి లోని జీఎం కార్యాలయం సమీపంలో అధికారులకు న్యాయబద్ధంగా రావాల్సిన పిఆర్పి పిఆర్పి చెల్లించాలని గత 13 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ న్యాయమైన డిమాండ్ ను చెల్లించాలని లేనియెడల భవిష్యత్తులో సి ఎం ఓ ఏ ఐ సభ్యులు తీసుకునే నిర్ణయాలకు బిసి అసోసియేషన్ పూర్తి మద్దతు తెలుపుతుందని పేర్కొన్నారు. సీఎంఓ ఏఐ అధికారుల అధ్యక్షుడు సొత్కూరి రమేష్ అధికారులు బీసీ సంఘం నాయకులు మద్దతు తెలిపినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మద్దెల శంకర్,ఏరియా నాయకులు కొట్టే రమేష్,ముల్కలపల్లి వెంకటేశ్వర్లు,అలవాల బాపురావు,గాండ్ల సంపత్,బీమారి వెంకటేష్,అందే శ్రీకాంత్,జితేందర్ సల్ల వెంకటేష్, బి. కార్తీక్, ఖాదర్, రామ సాయి కృష్ణ, సందీప్, వివిధ గనుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డిని పరామర్శించిన బీజేపీ నేత రామచంద్రరావు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్, బీజేపీ నాయకుడు కొండకర్ల నరేందర్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్యానల్ సంప్రదింపుల కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రరావు శనివారం పరామర్శించారు. మణికొండ డివిజన్ పరిధిలోని నరేందర్ రెడ్డి నివాసానికి విచ్చేసిన ఆయన, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నరేందర్ రెడ్డి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని, అతనికి అందుతున్న వైద్య సహాయాన్ని రామచంద్రరావు అడిగి తెలుసుకున్నారు. నరేందర్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో వీలైనంత త్వరగా కోలుకుని, మళ్లీ ప్రజాసేవలో యాక్టివ్‌గా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్ కుమార్ గౌడ్‌తో పాటు మణికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, పదాధికారులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడికి అరుదైన గౌరవం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజకీయాల్లో నమ్ముకున్న సిద్ధాంతానికి, పార్టీకి కట్టుబడి పనిచేసే నాయకులకు ఎప్పటికైనా సముచిత స్థానం దక్కుతుందని మరోసారి నిరూపితమైంది. పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారికి రానున్న కాలంలో అరుదైన గౌరవం దక్కుతుందని మరోసారి స్పష్టమైంది. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఉద్యమాన్ని ఊపిరిగా మలుచుకొని పోరాడిన ప్రతి ఒక్క నాయకుడికి కీలక గౌరవం దక్కుతుందని మాజీ మంత్రివర్యులు పి. సబితా ఇంద్రా రెడ్డి గారు నిరూపించారు. దానికి నిలువెత్తు నిదర్శనంగా నాటి ఉద్యమకారుడు అయిన రవీందర్ యాదవ్ ని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఉపాధ్యక్షులుగా నియమించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నూతన ఉపాధ్యక్షుడు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. నాడు తెలంగాణ ఉద్యమాన్ని తన ఊపిరిగా మలుచుకొని ఏ విధంగానైతే పోరాడానో, నేడు పార్టీ నమ్మి తనకు ఇచ్చిన ఈ పదవికి కూడా అదే రీతిలో పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి కి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, ధర్మారెడ్డి, ఎర్రోళ్ల యాదన్న, మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, రమేష్ ముదిరాజ్, మైసి రెడ్డి, నోముల రాము యాదవ్, యువజన అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్, కోనమొల్ల శ్రీనివాస్, సరికొండ దుర్గేష్, మంచర్ల చిరంజీవి, అశోక్ కురుమ, ఏర్వ సరితా మహేష్ నేత, నవీన్, రమణి యాదయ్య, విజయ్, క్రాంతి కుమార్, నరేష్ యాదవ్, వినోద్, ప్రవీణ్, రిషి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని రవీందర్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టాలి

- మార్చి 2027 నాటికి మూడు విడతల్లో పూర్తి చేయాలని ఆదేశం
- సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ శాఖ మంత్రి స్పష్టీకరణ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. భూ రీ-సర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఖమ్మం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, భూ భారతి సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీ-సర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీ-సర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని, శుక్రవారమే ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తుచేశారు.

### మార్చి 2027 నాటికి మూడు విడతల్లో

రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో భూ రీ-సర్వేను పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, దీనిపై ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని మంత్రి తెలిపారు. తొలి విడతలో భాగంగా ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీ-సర్వే చేపట్టినట్లు చెప్పారు. ఇందుకోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అయితే వీరికి ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. రీ-సర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 కలిపి మొత్తం రూ.60 అందజేస్తామని, విధుల్లో చేరని వారికి గడువిచ్చి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు.

### సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణపై ఆరా

ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా



దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ.. అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని మంత్రి పేర్కొన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి, నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీ-సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఒక సర్వే నంబరులో కొంత భూమిని ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత (22ఏ) జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

### గుడిసెల్లో నివసించే వారికే తొలి ప్రాధాన్యం

మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేయాలని, ఇందులో గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రానున్న ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా విద్యాశాఖ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

## ఎస్ ఐ ఆర్ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఓటర్ల గుర్తింపు కార్డు కోసం కొనసాగుతున్న స్పెషల్ ఎంటెన్సీ రివిజన్ లో అధికార యంత్రాంగానికి స్వచ్ఛందంగా సహకరిస్తున్న వాలంటీర్లకు ప్రత్యేక గుర్తింపును ఇవ్వనున్నట్లుఅత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి వెల్లడించారు. యజ్ఞంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ లో రాజకీయ పార్టీల నాయకులు కాకుండా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సామాజిక కార్యకర్తలు వాలంటీర్లుగా కలిసివచ్చి తమకు సహకరించాలని మల్లారెడ్డి పిలుపునిచ్చారు. హైదర్గూడా డివిజన్ లక్ష్మీరాం హరన్ ఆవరణలో



శనివారం ఏర్పాటైన వాలంటీర్ల హెల్ప్ డెస్క్ ను డిప్యూటీ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ లో ఓటర్ నమోదు కోసం ప్రజలు కదిలి రావాలని కోరారు. కొన్ని ప్రాంతాలలో ఎస్ఐఆర్ మందకొడిగా సాగడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల కార్యకర్తలు విద్యార్థులు, యువజన సంఘాల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిసి వచ్చి బూతు లెవల్ అధికారులతో సహకరించాలని కోరారు. ఎస్ ఐ ఆర్ లో వాలంటీర్లుగా పనిచేసిన వారికి ప్రశంసా పత్రాలను అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన స్థానిక నాయకులు విజయ్ కుమార్, ఎస్. వెంకటేష్, నరేందర్ అలియాస్ చిన్న, పవన్ అగర్వాల్, వివిధ సంఘాలు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సాయి రెడ్డి, కన్నబాబు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తక్షణమే కల్పించాలి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** దేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు చట్టసభలలో కనీసం 33 శాతం రిజర్వేషన్ తక్షణమే కల్పించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అరుణ, నీలమ్మ అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా భారత జాతీయ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐ డబ్బులు 5వ మహాసభ సిపిఐ రాజేంద్రనగర్ కార్యాలయం ఏ ఆర్ దేవరాజ్ భవన్ లో జరిగిది. ముఖ్యఅతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నారీ శక్తి వందన్ అభియాన్ పేరుతో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించినప్పటికీ నియోజకవర్గాల పునర్విభజన పేరుతో 2029 సంవత్సరానికి వాయిదా వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ తక్షణమే అమలు చేయాలని మోడీ సంకీర్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిరు. స్త్రీలపై జరుగుతున్న అన్ని రకాల దోపిడీ వివక్షత పీడనలకు కారణం ఫాసిస్టు సామ్రాజ్యవాద పితృస్వామ్య వ్యవస్థ కారణమని తెలిపారు ఆధిపత్య దోపిడీ పాలకవర్గాలను కూల్చడంతోనే మహిళల యొక్క విముక్తి ముడిపడి ఉందని పేర్కొన్నారు. ఆధునిక సమాజంలో కూడా స్త్రీలపై అత్యాచారాలు అపహరణలు వరకట్న వేధింపులు హత్యలు నిత్య కృత్యమైనాయని ఆవేదన వెలిబుచ్చారు సాంఘిక ఆర్థిక రాజకీయ సమానత్వం సమాజంలో మహిళలకు అందినప్పుడే మహిళా సాధికారిక సాధ్యం అవుతుందని తెలిపారు బలమైన మహిళా సమాఖ్య నిర్మాణం కొరకు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి



వరకు సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహిస్తూ జిల్లా మహాసభలను పూర్తి చేసుకుంటూ రాష్ట్ర మహాసభకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైమీద, లక్ష్మి, అనురాధ, విజయ కమల, మంజుల, శ్రీదేవి, సుజాత, యాదమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షురాలిగా నీలమ్మ, అధ్యక్షురాలిగా వడ్ల మంజుల, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కన్యగారి లక్ష్మి, ఉపాధ్యక్షురాలిగా యాదమ్మ, వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గా శ్రీదేవి, సహాయ కార్యదర్శులుగా రోజా, సుజాత, కోశాధికారిగా అలివేలు ను ఎన్నుకోవడం జరిగింది.

# చారిత్రక ఫిరంగి నాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నిజాం కాలం నాటి చారిత్రక ఫిరంగి నాలా రంగారెడ్డి జిల్లాలో తీవ్ర కబ్జాలకు గురవుతుండటం పట్ల టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శంషాబాద్ మండలంలోని సాతంరాయి, అలాగే సదరన్ మెగా టౌన్ షిప్ వెంచర్ పరిధిలో కబ్జాకు గురైన ఫిరంగి నాలా ప్రాంతాలను శనివారం ఆయన స్థానికులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాలా ప్రవాహానికి అడ్డుగా ఏకంగా ప్రహరీ గోడలు నిర్మించిన వైనాన్ని చూసి ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బక్కని నరసింహులు మాట్లాడుతూ.. గతంలో హైదరాబాద్ నగరంపై వరద ప్రభావాన్ని తగ్గించడానికి నిజాం కాలంలో ఈ ఫిరంగి నాలాను అద్భుతంగా నిర్మించారని గుర్తుచేశారు. షాబాద్ మండలం చందన్‌వెల్లి గ్రామంలో మొదలై ఇటు ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు వరకు దాదాపు 85 కిలోమీటర్ల పొడవునా కేవలం గ్రావిటీ (భూమ్యాకర్షణ శక్తి) ద్వారానే నీరు ప్రవహించేలా దీనిని రూపొందించారన్నారు. ఇంతటి చారిత్రక కాలువ నేడు అభివృద్ధి పేరిట భూ బకాసురుల కబంధహస్తాల్లో చిక్కి కనుమరుగవుతుండటం అత్యంత విచారకరమన్నారు. సాతంరాయి గ్రామంలో ఫిరంగి నాలాను ఏకంగా పూడ్చి వేసి, నిబంధనలకు విరుద్ధంగా అపర్ణ కన్స్ట్రక్షన్స్, వసుంధర కన్స్ట్రక్షన్స్ వంటి సంస్థలు బహుళ అంతస్తుల భవనాలు, ప్రహరీ గోడలు నిర్మించడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వనరులను ధ్వంసం



చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కనుమరుగవుతున్న ఫిరంగి నాలాపై ఇటు రెవెన్యూ, అటు ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆక్రమణలకు పాల్పడిన సంస్థలు, వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ చారిత్రక నాలాను పూర్తిస్థాయిలో పరిరక్షించి భవిష్యత్తు తరాలకు నీరు అందేలా చూడాలని, అలాగే నాలాలోకి ఎలాంటి మురుగునీరు చేరకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని బక్కని నరసింహులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# కార్మికులు, శ్రామికుల సంక్షేమానికి కట్టుబడి జనసేన పనిచేస్తుంది

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** జనసేన పార్టీ కార్మికులు, శ్రామికుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్, సింగరేణి కార్మికుల సమస్యలపై గళమెత్తుతామని జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్మిక నాయకుల సమావేశం హైదరాబాదులోని జనసేన కార్యాలయంలో శనివారం జరిగింది. సమావేశానికి హాజరైన కార్మికులు మాట్లాడుతూ జనసేన ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేయాలని, ప్రతీ కార్మికుడికి ఇన్సూరెన్స్ పథకం తీసుకురావాలని, ఆరోగ్య సంరక్షణ విధానాలు, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ పని చేయాలని, సింగరేణిలో మొబైల్ యాప్ వ్యవస్థ, టోల్ ఫ్రీ నెంబర్ విధానం తీసుకు రావాలని, మోటర్ రవాణా వ్యవస్థ సమస్యలు, చిరు వ్యాపారస్తులు, తోపుడు బండ్లపై వ్యాపారం చేస్తున్న వీధి వ్యాపారస్తుల సమస్యలపై దృష్టి పెట్టాలని, కార్మిక సంఘాల ఎన్నికల్లో జనసేన పార్టీ అనుబంధ విభాగాన్ని పోటీకి దింపాలి అనే అంశాలను పార్టీ దృష్టికి తీసుకువచ్చారు. కార్మిక నాయకుల ప్రతిపాదనలకు స్పందనగా తాళ్లూరి రామ్ మాట్లాడుతూ జనసేన సభ్యత్వంతో కార్మికులకు రూ. 5 లక్షలు ప్రమాదబీమా సౌకర్యం ఉంటుందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో కార్మికవ్యవస్థలో 44 విభాగాలకు సంబంధించిన ప్రధానమైన సమస్యలను జనసేన మేనిఫెస్టోలో పెడతామని ప్రకటించారు. తీవ్ర ప్రభావిత సమస్యలపై ప్రధానంగా దృష్టి పెడతామని, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్ర కార్మికుల సమస్యలపై స్వయంగా మాట్లాడతారని, కార్మికులకు జనసేన పూర్తి అండగా ఉంటుందని అన్నారు. నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులు, శ్రామికుల సంక్షేమానికి కట్టుబడి జనసేన పనిచేస్తుందని అన్నారు.



# ప్రకాష్ నగర్‌లో ఉద్రిక్తత

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** శంషాబాద్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని ప్రకాష్ నగర్‌లో నూతన మసీదు నిర్మాణం స్థానికంగా వివాదానికి దారితీసింది. కాలనీలోని పోతురాజు గుడి ఆవరణలో శనివారం అత్యవసరంగా సమావేశమైన బొడ్రాయి కమిటీ సభ్యులు, బస్తీ ప్రజలు ఈ విషయమై ఒక ఏకగ్రీవ తీర్మానం చేశారు. బొడ్రాయి కమిటీ సభ్యుల కథనం ప్రకారం.. ప్రకాష్ నగర్ కాలనీలోని పోతురాజు గుడి పక్కన గల సర్వే నెంబర్ 124/1ఏ, 124/2ఏ భూమి యజమాని ఇష్తేకారు షరీఫ్ ఇప్పటివరకు అక్కడ ఎలాంటి నిర్మాణం చేపట్టలేదు. అయితే, తాజాగా ఆ స్థలంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు (పర్మిషన్లు) లేకుండా నూతనంగా ఒక మసీదు నిర్మాణాన్ని ప్రారంభించారు. హిందూ సంప్రదాయాల ప్రకారం పోతురాజు గుడికి అత్యంత సమీపంలో ఈ కట్టడం నిర్మించడం సరికాదని భావించిన బస్తీ వాసులు శనివారం భూ యజమాని ఇష్తేకారు షరీఫ్‌ను కలిసి మాట్లాడారు. అయినప్పటికీ, తాను అక్కడే మసీదు నిర్మిస్తానని ఆయన స్పష్టం చేయడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు బస్తీలో అందరం కలిసిమెలిసి ఉన్నామని, భవిష్యత్తులో హిందూ-ముస్లిం మధ్య సుహృద్భావ వాతావరణం దెబ్బతినేలా ఈ నిర్మాణం సాగుతోందని కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా సాగుతున్న ఈ నిర్మాణాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. మసీదు నిర్మాణం ఇలాగే కొనసాగితే ప్రభుత్వ అధికారుల కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని స్థానికులు హెచ్చరించారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఈ అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ స్థానిక అధికారులు చర్యలు తీసుకోకపోతే, ఈ విషయమై ఆర్డీఓ, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి న్యాయం జరిగే వరకు పోరాడుతామని తీర్మానించారు. ఈ సమావేశంలో బొడ్రాయి కమిటీ ప్రతినిధులు నర్ర పాండు, నర్ర యాదగిరి, నర్రగిరి, నర్ర శ్రీనివాస్, నర్ర రామారావు, నర్రా బాబు, మక్కల విజయ్, ఎం. చంద్రశేఖర్, ఎమ్. మహేష్, ఎం. ప్రేమ్ కుమార్, ఎం. రజినీకాంత్, వి. సందీప్, ఎం. రాజు, జలేందర్, ఎం. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



